


వద్దని చెప్పినా వినక, పడుకోమని బతిమాలినా వినిపించుకోక — రాత్రంతా జాగారం చేసి "రాతిలోని రహస్యం" అన్న అపరాధ పరిశోధక నవల చదివి — తెల్లవారాక నిద్ర ఉపక్రమించారు మా వారు. "అయ్యో, చెప్పేదాకా అమావాస్య ఆగ"దన్నట్టు వీరు లేచేదాకా కాలం ఆగిపోతుందా?... ఆఫీసు టైం కావొస్తూంది. ఇంకొక అరగంటే వుందని మేల్కొలిపితే ఒకంతట లేస్తేనా? "అప్పుడేనా? అబ్బ! హా...య్" అని మూలుగుతూ ఆవలిస్తూ మరొక పావుగంట గడిపేశారు.

మరిక వూరుకుంటే ప్రయోజనం లేదని బ్రహ్మ ప్రళయం చేసే పాన్పు దిగారు. ఆఫీసుకి వెళ్ళడానికి యింకొక పావుగంటే వుంది. అదరా బాదరా కాలకృత్యాలు నిర్వర్తించుకుని వచ్చారు. కాఫీ అందించాను. తాగుతూ వుంటే పెట్టె తెరిచి బట్టలు తీశాను. తొందరగా తాగలేక, ఆలస్యం చెయ్యలేక, ఎలాగో కాఫీ తాగడం ముగించారు. బట్టలు తొడుక్కున్నారు. నేను లోపలికి పోబోతూ వుంటే, గాభరాగా "లతా సూదికుట్టు" అనా(రు).

"సూది కుట్టడమేమిటండీ!"

"అదే అదే. తొందరగా గుండీకుట్టు" — అంటూ తొడుక్కున్న లాల్చీ విప్పి యిచ్చారు.

అలమారులోని అలారం టైంపీసు పక్క దారపు ఉండ కనిపించింది గాని సూది దొరకలేదు. నేను వెదకడం చూసి ఆయన ఆందోళన పడి, "సూదేనా? నిన్న సాయంత్రం పువ్వులు గుచ్చుకొని ఎక్కడుంచావో గుర్తు తెచ్చుకో," అన్నారు.

"నేను పువ్వులు దండ గుచ్చాక పుస్తకం కుట్టాలని మీరే తీశారుగా."

"ఓఓఓ అవును కదూ" అని పుస్తకం తీశారు. అదృష్టం బాగుంది గనక అది అంచులోనే వుంది. వెంటనే గుండీ కుట్టేసి యిచ్చా. కుడుతున్నంతసేపూ ముళ్ళ మీద కూర్చున్నంత ఇబ్బందిపడి అవగానే తొడుక్కుని ఆఫీసుకెళ్ళారు ఆ తీరు చూస్తే నాకు నవ్వాగలేదు. తాపీగా పరిగెడితే ఎలా వుంటుందో అలా వెళ్ళారు.

వేళకి సూది కనిపించకపోతే ఏమయ్యేదో ననుకున్నా! ఒక్కమ్మడి లెక్కకు మిక్కుటంగా సందేహాలు ఆవిర్భవించాయి. పంచతంత్రం ప్రశ్నలు జ్ఞాపకం వచ్చాయి.

ఎక్కడిదా సూది? ఏమా కథ?

ఈ సూది పూర్వం సముద్రప్రయాణం చేసి భారతదేశానికి దిగుమతి అయి వచ్చేదట. మనుషులలో లాగే వీటిలో కూడా అనేక రకాలున్నాయి. కుట్టుసూది, గుండుసూది, మందుసూది వగైరా. గుండుసూదులేమో ఆఫీసులో, మేజాలమీద, అందమైన ముఖమల్ ఆసనం అలంకరించి అనేక కార్యాలలో ఉపయుక్తమవుతాయి. మహాత్ముని ధర్మమా అని యిప్పుడు విదేశాలనుంచి సూదులని తెచ్చుకోవలసిన అవసరం లేదు. మన దేశంలో కూడా యివి ఉత్పన్నమౌతున్నాయి.

సూది — మహాత్ముడు: — గాంధీజీ చెప్పిన అనేక సుభాషితాలలో ఒకటి "ఎందులోనైనా మంచిని మాత్రమే గ్రహించి చెడుని త్యజించడం" అనేది. ఒక చిన్న సంఘటన ఈ విషయాన్నెలా ఋజువు చేసిందో గమనించండి.

జాతిపితకి అనేకులనుంచి ఉత్తరాలొచ్చేవట. ఒకనాడొక పెద్ద కవరు వచ్చిందట. ఆ కవరులోని కాగితాలన్నీ చదివాక, వాటికి గుచ్చబడిన గుండుసూదిని మాత్రం పదిలపరచి కాగితాలని చిత్తుబుట్టలో పడేశారట. ప్రక్కనే యిదంతా గమనిస్తున్న వ్యక్తి ఆశ్చర్యంతో ఎందుకలా చేశారని అడిగారట. ఆయన క్లుప్తంగా, "ఈ ఉత్తరమంతటిలోనూ నాకు పనికొచ్చింది యిదొక్కటే!" అన్నారట.

వస్తువు ఉపయోగించుకునే వారిని బట్టి వుంటుంది కదా! గుండుసూది కూడా ఒక్కొక్కళ్ళకొలాగ పనికొస్తుంది. ఈనాటి నేరపరిశోధక సాహిత్యంలో సూది విశిష్ట స్థానాన్ని ఆక్రమించింది. దుష్టనాయకుడు డిటెక్టివ్ అసిస్టెంటుని గాని, పారిని గాని డిటెక్టివ్ జాడ చెప్పమని అడుగుతాడు. ఆ అసిస్టెంటు చెప్పనంటాడు. అతని గోళ్ళలో యీ సూదులని గుచ్చి హింసిస్తాడు. అప్పటికీ అసిస్టెంట్ చెప్పడు. "అయితే చావ్" అని కోపంతో అతణ్ణి చంపేలోగా "ఆగు" అని గర్జిస్తూ డిటెక్టివ్ ప్రవేశిస్తాడు. ఆ తర్వాత అత్యవసరమైన విషయ వివరణతో అతిత్వరగా కథ ముగుస్తుంది. కాని ఈ కథలంటే వృద్ధులకి కోపం. "ఓ భారతీమా భాగవతియా! ఇరవై నాలుగంటలూ చావులూ, శవాలు దిక్కుమాలిన కథలు" అని కొప్పడతారు.

అన్నట్టు భారతమంటే గుర్తొచ్చింది. డిటెక్టివ్ సాహిత్యంలోనేగాక సూది (రకం మారిందనుకోండి) భారతంలో కూడా

"లతిక"

---

నీకొన్ని వక్రమార్గంలోకి తీసుకొని పోవుచున్నవి.

కాబట్టి పౌరులు, ప్రభుత్వం, మరియు పత్రికలు ఇకముందు ఇల్లాంటి అవినీతి కార్యములు జరుగకుండా తగు చర్యలు తీసుకొని వీరి నైతిక ప్రవర్తన బాగుపరచగలరని విశ్వసించుచున్నాను. లేనిచో ఈ అశ్రద్ధను వారు బలహీనంగా తీసికొని ఇకముందు కూడ తమ ప్రతాపములను కొనసాగించగల రనటంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. ★

ప్రెసిడెంట్ కలాలు



*What more can you say about a pen?*

అది మెత్తగా వ్రాయును
అది గట్టిగా వుండును
అది చాలాకాలము
పనిచేయును....




**PRESIDENT**
**FOUNTAIN PEN**
*Sold Everywhere*

## ★ అల్లిక ★

సాక్షాత్కరించింది. వాడి సూది మొన మోపినంత మేర భూభాగాన్ని కూడా పాండవులకివ్వనని దుర్యోధనుడు మొండికెత్తేసే కదా భారతయుద్ధం దాపురించింది!

మా అన్నయ్య కళ్ళజోడు పెట్టుకున్నాడని ఎత్తిపొడుస్తూ బామ్మ అంటూండేది కదా "ఏం కాలమోనమ్మా! ఇంతప్పటినుంచి కళ్ళకి చత్వారం. మా వాడు ఇలాటి వెలుగుగుమా, ఏతన్నావా? మా తాతకి 70 ఏళ్లున్నా కళ్ళజోడు అవసరం లేదు. ఏమనుకున్నావో! అవలీలగా సూదిలోకి దారం ఎక్కించగలిగే వారు. పోయాయి. ఆ రోజులూ పోయాయ్" అని. గతాన్నీ ప్రస్తుతాన్నీ సమన్వయించలేక పోయామని చింతిస్తూ శ్రీ నారాయణరెడ్డి గారు "...రెంటిని కలిపి కుట్టే సూది కానగలేక క్రుంగితి" నంటారు.

కాని, బామ్మ చెప్పినదాని ప్రకారం దృష్టి పరీక్షకి ఉపకరణం సూదిలోకి దారం ఎక్కించడం. డాక్టరు దూరాన అక్షరాలు, చుక్కలున్న బోర్డులు పెట్టి, వాటిని చూడమని దృష్టిపరీక్ష చేస్తారుగాని ఈ సూది పరీక్ష ఎందుకు అవలంబించరో మరి?

వైద్యానికి సూదికి అవినాభావ సంబంధం! గజ కురుపునుంచి పక్షవాతం వరకు గల సమస్త రోగాలకీ సూదిమందు వాడాల్సిందే. వెనకటి కొక రోగికి, మతి మఱుపు డాక్టరు యింజక్షనిచ్చారట. తదుపరి ఆ సామగ్రి అంతా పెట్టెలో పెట్టుకున్నాక అతనికి అనుమానం వచ్చిందట. ఇంజక్షన్ సూది దాచలేదని వెదికితే ఎక్కడా దొరకలేదు. ఇంకేముంది? సూది రోగిచేతిలో విరిగి పోయిందన్నాట్ట. సమయానికి అక్కడే వుంది నర్సు ఆమె యీ ఆర్భాటమంతా గమనిస్తూనే వుంది గనక వెంటనే గుర్తుచేసిందట, డాక్టరు గారు సూది జేబులో వేసుకున్న వైనం! లేకపోతే ఆ డాక్టరు నిష్కారణంగా రోగి చెయ్యి ఆపరేషన్ చేసేవాడేమో!

మతి మరుపునుంచి యింత తతంగం సంభవించింది. కాని సూది పోయిందని ఒకావిడ సోదికెళ్ళిందట. "సూది పోయెనంచు సోది చెప్పింపగ, పాత గుట్టులన్ని బయలుపడియె" ఆ అమాయకు రాలెవరో గాని సోది చెప్పించిందిగాని, "గడ్డిమేటు వెదికి సూదిని తీస్తా" నంటాడొక డిటెక్టివ్.

అజ్ఞానమూ, అమాయకత్వమూ మేళవించిన వ్యక్తులే పరమానందయ్యగారి శిష్యులు. వీరు సూది తేవడం కోసం చేసిన ప్రయత్నం ప్రతివారికీ నవ్వు పుట్టిస్తుంది.

పరమానందయ్యగారి శిష్యులలో ఒకతి కాలికి ముల్లు గుచ్చుకుంది. సూది పట్రమ్మన్నారు గురువుగారు. నేనంటే నేనని అంతా బయల్దేరారు. ఎవరో ఒక పుణ్యాత్ముడు సూది యిచ్చాడట. దాన్ని అంతా కలిసి పట్టికెళ్ళడమెలా? వీళ్ళ అజ్ఞానానికి నవ్వుకుని ఆ పుణ్యాత్ముడే ప్రక్కన పడివున్న తాడిమాను చూపాడు. దానికి సూది గుచ్చి పట్టుకెళ్ళమన్నాడు. సరేనని ఆ తాటిమానుకి సూదిగుచ్చి మోసుకెళ్ళారు శిష్య బృందం.

సూదికి సంబంధించిన కథలు అనేకం వున్నాయి. చిన్నప్పుడు పెద్దవాళ్ళని కథ చెప్పమని బాధపెడితే ఈ కథ చెప్పేవారు. దీనికి అంతం లేదు. వినేవాళ్ళ ఓపిక. చెప్పేవాళ్ళు ఒకే ఒక నిబంధన కల్పించేవారు. ఆసాంతం ఊ కొట్టాలని.

అనగనగా ఒక జంగమయ్య వుండేవాడు. అతను బొంత కుట్టడానికి నూతిమీద మంచం వేసుకున్నాడు. కుడుతూవుంటే సూది జారిపోయి నూతిలో పడిపోయింది. సూదీసూదీ భేతాళా అన్నాడు. దారం పడిపోయింది. దారం దారం భేతాళా... బొంతపడిపోయింది. బొంతా బొంతా భేతాళా...మంచం పడిపోయింది. మంచం మంచం భేతాళా అంటూ జంగమయ్యకూడా నూతిలో పడిపోయాడు.

కథ యింతవరకు సక్రమంగా సాగుతుంది. ఇంకా వుందని వింటున్నవాళ్ళు ఊఁ కొడతారు. సరి! ఇంకేముంది? ప్రశ్నలు మొదలు! ఊ అంటే వస్తాడా? ఉహుఁ అంటే వస్తాడా? నవ్వితే వస్తాడా? ఊరుకుంటే వస్తాడా? బాగుందంటే వస్తాడా? రాడంటే వస్తాడా?—ఆ సమయంలో భలే కోలాహలంగా వుంటుంది. ఆ చిన్నతనం గుర్తొస్తే "మళ్ళా ఎప్పటికైనా ఆ నాటి ఆనందం ఉత్సాహం వస్తాయా" అనిపించకమానదు ప్రతివారికి. ★

**కోరింత దగ్గు అనే కక్కాయదగ్గుకు**



స్టాంపు వాలి కొంగ మార్కు మందు
ప్రాణదానమిచ్చును వంటి పిల్లలకు
తరచు సంభవించు కోరింత దగ్గుకు
నిరపాయమైన మందు 8 అమావాస్యలు పోవలయునని యేమరవద్దు 8 రోజులలో తప్పక గుణము నిచ్చును. ఆంధ్రదేశములో అన్ని మందుషాపులలో దొరకును.

జి.యస్.స్టీయర్ & కో., మద్రాసు-1